క్లుప్తంగా

'ఆదర్శ' ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కుంటాల: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు సందుక్వర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల అసోసియేషన్ నూతన క్యాలెండర్, డైరీని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించి మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు స్వర్ణలత, సుధారాణి, నితిన్, దత్తాత్రి, సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అక్రమాలపై ఉద్యమించాలి



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్

ఖానాపూర్: మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, పట్టణ ప్రజల సమస్యలపై పార్టీ శ్రేణులు ఉద్యమించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు నాయిని సంతోశ్ మాట్లాడుతూ ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు స్ట్రీట్ కార్నర్ మీ టింగ్స్ నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. రాము, బుచ్చన్న, లక్ష్మణ్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్ ఉన్నారు.
బీజేపీ మైనార్టీ మోర్చా ఖానాపూర్ పట్టణాధ్యక్షుడిగా రుస్తుంను నియమించినట్లు పట్టణాధ్యక్షుడు సంతోశ్ తెలిపారు. నూతన అధ్యక్షుడిని పలువురు సన్మానించారు.

పోషకాహారం అందించాలి

ఖానాపూర్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులందరికీ పోషకాహారం అందించాలని మున్సిపల్ చైర్మన్ రాజేందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని కమిషనర్ రత్నాకర్‌రావు, నాయకులతో కలిసి తనిఖీ చేశారు. అక్కడున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుతో పాటు మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును పరిశీలించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఖలీల్ కాలనీలోని కంటివెలుగు కేంద్రాన్ని సందర్శించారు. శంకర్, సంతోశ్, సురేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

నిర్మల్ శివారులో మంటలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ చెరువుకట్ట శివారు అటవీ ప్రాంతంలో సోమవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది అక్కడికి వెళ్లి మంటలను ఆర్పివేశారు. దీనిపైన ఎఫ్ఆర్వో జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ సమాచారం తెలియగానే 10 మంది సిబ్బంది వెళ్లి మంటలు ఆర్పివేశారన్నారు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదని.. విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు.

భీమన్న దేవుని జాతర

ఖానాపూర్: మండలంలోని రాజుర గ్రామంలో భీమన్న దేవుని జాతర మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతరకు సమీపంలోని గ్రామాల ప్రజలు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

కొనసాగుతున్న మల్లన్న జాతర

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో మూడు రోజులుగా మల్లన్న జాతర కొనసాగుతోంది. సోమవారం పలువురు భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం నిర్వహించే కుస్తీ పోటీల్లో మహారాష్ట్ర ప్రాంత మల్లయోధులు పాల్గొంటారని గ్రామస్తులు తెలిపారు.

సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

నిర్మల్‌చైన్‌గేట్: ఈనెల 15న జరిగే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించి వేడుక నిర్వహణకు రూ.పది లక్షలు మంజూరు చేయాలని సేవాలాల్ సేన కమిటీ జిల్లా అధ్యక్షులు రాజేశ్ సేవాలాల్ అన్నారు. అనంతరం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు.

కలెక్టర్‌కు వినతి

నిర్మల్‌చైన్‌గేట్: అఖిల భారతీయ భగవద్గీత ప్రచార మండలిలో జరిగిన అక్రమాలు అరికట్టాలని కోరుతూ సోమవారం అఖిల భారతీయ భగవద్గీత ప్రచార మండలి సభ్యులు కలెక్టరేట్‌లో కలెక్టర్ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గీతామండలి నిజామాబాద్ కేంద్ర కమిటీ నేతృత్వంలో 1964లో గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసుకొని సభ్యులను నియమించారన్నారు. గవర్నింగ్ బాడీ సభ్యుడు వెంకటరమణ అనుమతుల్లేకుండా ఇష్టానుసారం పనులు చేస్తున్నాడని పేర్కొన్నారు. వెంటనే వెంకటరమణపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన 'లక్కిడి'
నిర్మల్‌చైన్‌గేట్: కలెక్టరేట్‌లో నూతన కలెక్టర్ వరుణ్‌రెడ్డిని సోమవారం కాంట్రాక్టర్ లక్కిడి జగన్మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం, సాయిబాబా ప్రతిమ అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట జైపాల్‌రెడ్డి ఉన్నారు.

'మహా' కూలీలకు ఉపాధి



లక్ష్మణచాందలో పసుపు ఉడికిస్తున్న కూలీలు



పసుపు ఎత్తుతున్న మహిళ కూలీలు

- పసుపు ఉడికించేందుకు 100 మంది రాక
- డబ్బాకు రూ.100 చెల్లిస్తున్న లక్ష్మణచాంద మండల రైతులు

లక్ష్మణచాంద: మండలంలోని వివిధ గ్రామాల్లో సాగు చేసిన పచ్చ బంగారం అయిన పసుపు పంట తవ్వకాలు రైతులు చేపడుతున్నారు. తవ్విన దుంపలను ఉడికించి ఎండబెట్టాలి.. తర్వాత వచ్చిన నాణ్యమైన కొమ్ములను మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తుంటారు. అయితే పసుపును యంత్రం ద్వారా ఉడికించే సమయంలో అగ్గి దగడు(వేడి)ఎక్కువగా వస్తుంది. దీంతో స్థానిక కూలీలెవరూ ఉడికించేందుకు ముందుకు రావడం లేదు. మరోవైపు మహారాష్ట్రలో పని దొరక్కపోవడంతో పలువురు కూలీలు ఉపాధి కోసం లక్ష్మణచాంద మండలానికి వలస వచ్చారు.

మండలానికి వంద మంది రాక..
ప్రతి సంవత్సరం ఈ సీజన్‌లో పసుపు ఉడికించేందుకు లక్ష్మణచాందకు వచ్చి రెండు నుంచి మూడు నెలల పాటు ఉపాధి పొందుతామని కూలీలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మండలంలోని లక్ష్మణచాంద, పీచర, చామన్‌పెల్లి, వడ్యాల్ తదితర గ్రామాలకు మహారాష్ట్ర నుంచి సుమారు 100 మంది కూలీలు కుటుంబంతో వచ్చారు.

డబ్బాకు రూ.100
స్థానిక రైతులు పసుపు ఉడికించేందుకు యంత్రం సమకూర్చుతారు. ఇందుకు చేను రైతే యంత్రం యజమానికి ఒక డబ్బా ఉడికించినందుకు రూ.200 చెల్లిస్తారు. ఇందులోంచే ఒక్కో డబ్బా పసుపు ఉడికించినందుకు రూ.100 కూలీలకు చెల్లిస్తున్నారు. పసుపు ఎత్తుకోవడం..కట్టెలతో మంట చేయడం వంటి అన్ని పనులు వాళ్లే చేసుకుంటున్నారు. ఇలా రోజు ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు రోజుకు దాదాపు 40నుంచి 50 డబ్బాల పసుపు ఉడికిస్తున్నామని కూలీలు పేర్కొంటున్నారు.

రోజుకు రూ.500 వరకు సంపాదన
మహారాష్ట్ర కూలీలు 10 మంది ఒక గ్రూపుగా ఏర్పడి ఆయా గ్రామాల్లో పసుపు ఉడికించే పనులు చేస్తున్నారు. నిత్యం ఒక్కో బృందం యాభై డబ్బాల వరకు పసుపు ఉడికిస్తుండటంతో సుమారు రూ.ఐదు వేల వరకు ఆదాయం వస్తుంది. దీంతో తమకు ఒక్కొక్కరికి రూ.500వరకు గిట్టుబాటు అవుతుందని కూలీలు తెలిపారు.

కుటుంబపోషణకు వచ్చా



మాది మహారాష్ట్రలోని నాందేడ్. అక్కడ సరైన ఉపాధి లేకపోవడంతో కుటుంబపోషణ కోసం లక్ష్మణచాంద వచ్చాం. ఇక్కడ పసుపు ఉడికించే పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాం.
– గజానన్, మహారాష్ట్ర కూలీ

కొంత ధర పెంచాలి



మహారాష్ట్రలో మేమున్న ప్రాంతంలో పనుల్లేకపోవడంతో ఇక్కడకు వచ్చాం. ప్రస్తుతం పసుపు పంట ఉడికిస్తున్నందుకు ఒక డబ్బాకు రూ.100 ఇస్తున్నారు. రైతులు మా కష్టం చూసి డబ్బాకు రూ.150 ఇస్తే బాగుంటుంది.
– తిరుపతి, మహారాష్ట్ర కూలీ

అటెన్షన్ ప్లీజ్.. రోడ్డుకు మరమ్మతులెప్పుడో..



తానూరు: మండలంలోని మహాలింగి ఎక్స్‌రోడ్డు నుంచి బామ్ని గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో ద్విచక్రవాహనదారులు రాత్రి గుంతలు తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: జగదీశ్, పీఆర్ ఏఈ, ఫోన్: 94408 36125

విద్యార్థికి ప్రోత్సాహకం

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్ ఎంజేపీ కళాశాల విద్యార్థి అరవింద్ ఇటీవల నిర్మల్‌లో నిర్వహించిన 1600 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబర్చి బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా రు. దీంతో సోమవారం పాఠశాలలో విద్యార్థిని ప్రి న్సిపాల్ సంతోశ్ అభినందించారు. ప్రయాణ ఖర్చుల కోసం అధ్యాపకులు రూ.ఐదు వేలను విద్యార్థికి అందించారు. ఏటీపీ సురేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెప్పోత్సవం

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లిలో ఘనంగా తెప్పోత్సవం నిర్వహించారు. ఏటా శివరాత్రి పండుగకు ముందు వచ్చే సోమవారాల్లో తెప్పోత్సవం నిర్వహిస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు.

సినిమాలు



తిరుమల : మైఖేల్
నారాయణ : ధమాకా
వెంకటేష్ : వాల్తేరు వీరయ్య

- నిర్మల్‌టౌన్

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

దస్తురాబాద్: ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ లక్ష్మీ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్సులో పాల్గొని గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కరించిన సమస్యలను వివరించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముధోల్: తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ శ్యాంసుందర్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు పాల్గొనే ఫిర్యాదుల విభాగంలో ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తే పరి ష్కారమవుతాయని పేర్కొన్నారు. ఎంపీడీవో సురేశ్‌బాబు, ఎంఈవో మైసాజీ, ఎస్టీవో సత్యనారాయణ, ఏవో భాస్కర్, ఇరిగేషన్ ఏఈ రమేశ్, ఏపీఎం అశోక్, పశువైద్యాధికారి రాజేశ్, అధికారులు పాల్గొన్నారు.

సారంగపూర్: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంతోశ్‌రెడ్డి ప్రజావాణి నిర్వహించారు. పలు గ్రామాల రైతులు తమ భూముల సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఓ లక్ష్మారెడ్డి, ఏఓ రాజశేఖర్‌రెడ్డి, పీఆర్ ఏఈ శరత్, అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు అర్జీ సమర్పిస్తున్న పుస్పూర్ గ్రామస్తులు

కలెక్టర్‌కు వినతి
లోకేశ్వరం: మన ఊరు– మన బడిలో భాగంగా పుస్పూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలకు నిధులు మంజూరు చేయాలని నిర్మల్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డికి గ్రామస్తులు అర్జీ సమర్పించారు. విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని.. సమస్య పరిష్కరించాలని కోరారు. సర్పంచ్ నర్సన్న, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

నిరుపేదలకు ఇళ్లస్థలాలు అందించాలి

లోకేశ్వరం: ఇల్లు లేని నిరుపేదలకు ఇంటిస్థలంతో పాటు దానిని నిర్మించుకునేందుకు రూ. ఐదు లక్షలు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మురళీమోహన్, లోకేశ్వరం గ్రామస్తులు కోరా రు. ఈమేరకు సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు.ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలోని కేజీబీవీ వెనుకాల ఉన్న 11 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముత్తన్న, నాయకులు ప్రసాద్, భోజమ్మ, నీరజ తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

నిర్మల్‌రూరల్: మండలంలోని నీలాయిపేట్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జెడ్పీ సీఈవో సుధీర్ సూచించారు. గ్రామంలో జరుగుతున్న పనులను సోమవారం పరిశీలించారు. గ్రామపంచాయతీ కొత్త భవనం, వైకుంఠధామం, నర్సరీ తదితర పనులు తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందికి సూచనలు చేశారు. నర్సరీలో మరిన్ని మొక్కలు పెంచాలని సూచించారు. హరితహారం కార్యక్రమం ద్వారా నాటిన మొక్కలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సాయిరాం, ఏపీవో తుల రామకృష్ణ, సంర్పంచ్ సాయన్న, మాజీ సర్పంచ్ విలాస్ తదితరులు ఉన్నారు.



వైకుంఠధామం పనులు పరిశీలిస్తున్న సుధీర్

ఉపాధ్యాయులు సీనియార్టీ లిస్టుపై అభ్యంతరాలుంటే తెలపాలి

నిర్మల్‌రూరల్: ఉపాధ్యాయుల అన్నీ కేటగిరీల ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన పాయింట్లతో కూడిన ప్రొవిజినల్ సీనియార్టీ లిస్టును నిర్మల్ జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్ www.deonml.weebly.comలో పొందుపరిచామని డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే ఆన్‌లైన్‌లో ఈనెల 7, 8వ తేదీల్లో ఆన్‌లైన్‌లోనే తెలియజేయాలని సూచించారు. వివరాలను ఉపాధ్యాయులు పరిశీలించుకుని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే బదిలీకి ఎలా దరఖాస్తు చేశారో, అదే వెబ్‌సైట్‌లో అభ్యంతరం సమర్పించాలని వివరించారు. ఎస్జీటీ, తత్సమాన కేటగిరీ ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన అభ్యంతరాలను జిల్లా విద్యాశాఖ అధికారికి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తమ అభ్యంతరాలను రీజినల్ జాయింట్ డైరెక్టర్ వరంగల్‌కు ఆన్‌లోన్ సమర్పించాలని తెలిపారు. ఈ ప్రక్రియకు రాష్ట్ర విద్యాశాఖ వెబ్‌సైట్ www.schooledu.telangana.gov.inలో ఆప్షన్ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ వెబ్‌సైట్ ఈనెల 7, 8 తేదీల్లో అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.

కొలువు సాధించిన యువతకు సన్మానం
లోకేశ్వరం: మండలంలోని రాజూర గ్రామానికి చెందిన గొల్ల శ్రీకాంత్, ఒరికే సాయినాథ్ అగ్నిపథ్‌లో ఉద్యోగాలు సాధించారు. సోమవారం వారిని పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ముత్తగౌడ్, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ పోతన్న, నవీన్, కారదర్శి మహేశ్ ఉన్నారు.

సన్మానం
తానూరు: స్థానిక తహసీల్దార్ వెంకటరమణ ఇటీవల రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వెంకటరమణను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. ఆర్ఐ గంగాధర్, డిటీ లచ్చారం, సిబ్బంది ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం
ఖానాపూర్: ప్రజాస్వామ్యంలో ఓటుహక్కే ఆయుధమని ప్రిన్సిపాల్ అబ్దు ల్ హమీద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సంతోశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్నికల సంఘం రూపొందించిన వీడియో ప్రదర్శించారు.

వరిపొలాలు పరిశీలన
ఖానాపూర్: మండలంలోని గ్రామాల్లో సాగు చేస్తున్న పొలాలను మండల వ్యవసాయ అధికారి ఆసం రవి పరిశీలించారు. బీర్నంది, రంగపేట గ్రామాల్లో పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. ఏఈఓ రాకేశ్, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్ గ్రామంలో వరి పంటను ఏవో జాదవ్ సాయికిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మొగి (కాండం తొలిచే పురుగు)నివారణకు సూచనలు చేశారు.

లక్ష్మణచాంద: సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో వెదజల్లే పద్ధతిలో సాగు చేస్తున్న వరి పంటను సోమవారం సోన్ ఏఈవో అంబాజీ పరిశీలించారు. వెదజల్లే పద్ధతిలో పెట్టుబడులు తగ్గి రైతులకు మేలు జరుగుతుందన్నారు. మొగి పురుగు నివారణకు జాగ్రత్తలు వివరించారు.

హాథ్ సే హాథ్ జోడో ప్రారంభం

కుభీర్: మండలంలోని పల్సి గ్రామంలో సోమవారం హాథ్ సే హాథ్ జోడో యాత్రను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనంద్‌రావ్ పటేల్ పార్టీ జెండా ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం నాయకులు ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో పండరిగౌడ్, సల్లా రమేశ్, పార్టీ మండలాధ్యక్షుడు జయరాం, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఇన్‌చార్జి అంజద్ షేక్, విలాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కడెం: హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని ప్రతి పల్లెకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చొప్పదండి దుర్గభవాని అన్నారు. సోమవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి యాత్రను ప్రారంభించారు.



కుభీర్: జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిచెల్మ రోడ్డుకు అనుమతి లేదు

- డీఎఫ్‌వో సునీల్‌హిర్మత్

పెంబి: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం పిక్కీర్‌పేట వద్ద ఎంపీ సోయం బాపురావ్ పెంబి మండలం పుల్గంపాండ్రి–సిరిచెల్మ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అయితే ఈ రోడ్డు నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని డీఎఫ్‌వో సునీల్‌హిర్మత్ తెలిపారు. మండల కేంద్రలోని అటవీ శాఖ కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. పక్కీర్‌పేట్‌లో రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని కూడా తాము అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా రోడ్డు నిర్మిస్తే అటవీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఐఎఫ్ఎస్ అనూజ్ అగర్వాల్, ఎఫ్ఆర్వో రామకృష్ణ ఉన్నారు.



మాట్లాడుతున్న డీఎఫ్‌వో సునీల్ హిర్మత్

పంచగుడుల చరిత్ర వెలికి తీసేలా పరిశోధన

లోకేశ్వరం: పంచగుడుల చరిత్రను వెలికితీసేందుకు పరిశోధన చేస్తున్నామని తెలుగు, సంస్కృతం పద్య కవి, సంస్కృత భాషా ప్రచార సమితి ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకట్ తెలిపారు. మండల కేంద్రంలోని పూర్వ పట్వారి, మాజీ సర్పంచ్ సదాశివ్‌రావును సోమవారం కలిశారు. పంచగుడుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లోకేశ్వరం మండలంలోని చారిత్రకమైన పంచగుడులు బ్రహ్మేశ్వర, లోకేశ్వరం, ఘట్‌కేశ్వర్, డొంకేశ్వర్, నాళేశ్వరం మొదలగు వాటిని పరిశోధించామన్నారు. ఈ ఐదు గుడుల్లో ప్రధాన దేవుడు శివుడేనని తెలిపారు. ఆయా ప్రాంతాల బట్టి ఆయా పేర్లు వచ్చాయని పేర్కొన్నారు. వివిధ పురాణాలు, క్షేత్ర పురాణాల ఆధారంగా ఇవి చాలా ప్రాచీనమైనవని గుర్తించినట్లు చెప్పారు. ఈ ఐదు గుడులకు సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.



సదాశివ్‌రావుతో వివరాలు సేకరిస్తున్న వెంకట్

ఉపదేశం స్వీకరించిన జంటలు

కుభీర్: మండల కేంద్రంలోని శ్రీవిఠలేశ్వర మందిరంలో ఆర్యవైశ్యులు తమ గురువుతో ఉపదేశం తీసుకునే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని 30 జంటలకు సికింద్రాబాద్ నుంచి వచ్చిన సిద్ధేశ్వర అయ్యగారు ఉపదేశం ఇచ్చారు. గణపతి, హనుమాన్, విఠల రుక్మాబాయి, మహదేవ్ మందిరంలో అభిషేకం చేసి హారతి ఇచ్చారు. సిద్ధేశ్వర అయ్యగారు–గాయత్రి దంపతులను సన్మానించారు. నిఖిల్‌సేట్, రెడిశెట్టి సంతోశ్, అనుసేట్, సూర్యకాంత్ సేట్, శ్రీధర్, విఠల్‌సేట్, సాయినాథ్ సేట్ తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

ఖానాపూర్: పోడు భూములు సాగు చేస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం హ క్కు పత్రాలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కె.సర్దార్‌సింగ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పోడు రైతులతో కలిసి ఏఐకేఎంఎస్ ఆ ధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఫారూక్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జె.రాజు, నర్సయ్య, లక్ష్మణ్, శ్రీను, బాలయ్య, ప్రసాద్, పలువురు నాయకులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

'కంటివెలుగు' పరిశీలన
లక్ష్మణచాంద: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సోమవారం వైద్యసిబ్బంది పరిశీలించారు. కంటి సమస్యలతో బాధపడేవారు రైతువేదికలో నిర్వహించే శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుగుణ, ఆశవర్కర్ శారద ఉన్నారు.

నేటి నుంచి లింగాలో కంటివెలుగు
భైంసారూరల్: మండలంలోని లింగా గ్రామంలో మంగళవారం నుంచి కంటివెలుగు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ గణేశ్ అన్నారు.

ఆర్థికసాయం అందజేత
ఖానాపూర్: పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన సరస్వతి అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ సందర్భంగా ఆపరేషన్ నిమిత్తం ప్రజాసేవాసమితి ఆధ్వర్యంలో రూ.ఐదు వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ప్రజా సేవా సమితి నాయకులు అమంద శంకర్, సభ్యులు కౌసర్ జాని ఉన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం
లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్ గ్రామంలో ఉపాధిహామీ పనులను సర్పంచ్ నర్సన్న ప్రారంభించారు. నాయకులు గన్ను నర్సారెడ్డి, దినాజీ, నర్సయ్య, బండి ప్రశాంత్, ఎఫ్ఏ సికిందర్ ఉన్నారు.

మహాధర్నా జయప్రదం చేయండి
భైంసాటౌన్: ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్లస్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.మూడులక్షలు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 9న చేపట్టే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఐబీ వద్ద కరపత్రాలు ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, నూతన్‌కుమార్, కేవీపీఎస్ కన్వీనర్ పోశెట్టి తదితరులు ఉన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు
లక్ష్మణచాంద: మండలంలోని తిర్పెల్లి గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. సర్పంచ్ క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వాగు సమీపం నుంచి గ్రామ శివారు వరకు ఐదు చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. దీంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లే అవకాశం ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యదర్శి వీణ, వీడీసీ సభ్యులు రవి, సుధాకర్, రజినీకాంత్, సురేశ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ
తానూరు: మండలంలోని వడ్‌గాం గ్రామంలో రూ.25 లక్షలతో చేపట్టే హనుమాన్ ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. మండల మాజీ అధ్యక్షుడు బాశెట్టి రాజన్న పాల్గొన్నారు. వడ్‌గాంలో రైతు మాద్‌నూరే రమేశ్, కల్యాణిలో సంబాజీ మృతి చెందారు. వారికి మంజూరైన రైతుబీమా చెక్కులను బాధిత కుటుంబాకు అందించారు. పోతారెడ్డి, గోవింద్‌రావ్‌పటేల్, చంద్రకాంత్ యాదవ్, మొగ్లి సర్పంచ్ పుండలిక్, తదితరులు పాల్గొన్నారు.